19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం 24 నవంబరు 2025 పేజీలు 8

# గ్రానైట్ పరిశ్రమల సమస్యలను పరిష్కరిస్తాం

- ప్రతి జిల్లాలో గనుల శాఖ కార్యాలయాలను సుందరంగా నిర్మిస్తాం
- రాష్ట్రంలోనే ఒంగోలులో తొలి కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం
- వైజాగ్‌లో పరిశ్రమల స్థాపనతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- ఇసుక కొరత లేకుండా ఉచిత ఇసుక పాలసీ అమలు
- రూ.2.14 కోట్ల వ్యయంతో నూతన భవన నిర్మాణ భూమి పూజలో మంత్రులు కొల్లు రవీంద్ర, స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, ఉగ్ర నరసింహారెడ్డి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో 26 జిల్లాల్లో గనులశాఖ కార్యాలయాలను నిర్మిస్తామని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం స్థానిక దక్షిణ బైపాస్ రోడ్డు వద్ద రూ 2.14 కోట్ల రూపాయలతో నిర్మించనున్న నూతన కార్యాలయానికి రాష్ట్ర గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గనులశాఖ మంత్రి కొల్లురవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిగా ప్రకాశం జిల్లా ఒంగోలులో గనులశాఖ కార్యాలయాన్ని నిర్మించడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఒంగోలులో నిర్మించే గనుల శాఖ కార్యాలయాన్ని మోడల్ కార్యాలయంగా నిర్మించడానికి చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. ఒంగోలులో 20 సెంట్ల భూమిలో రూ.2 కోట్ల 14 లక్షల వ్యయంతో సుందరమైన భవనాన్ని నిర్మించడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇసుక కొరత లేకుండా ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మైనింగ్ పాలసీని అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. అమెరికా తర్వాత రాష్ట్రంలో వైజాగ్‌లో పరిశ్రమలు స్థాపించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అమెరికా తర్వాత గూగుల్ సంస్థ వైజాగ్‌లో పరిశ్రమలను సాధించడానికి ముందుకు వచ్చిందని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన వైజాగ్ పారిశ్రామిక వేత్తల పెట్టుబడుల సదస్సులో 13.5 లక్షల కోట్ల రూపాయలు పెట్టు బడులు పెట్టడానికి మిగతా 3లో



## అంధుల మహిళా టి20 వరల్డ్ కప్‌లో భారత జట్టు గెలుపుపై హర్షం

**కరుణకుమారి ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు గెలుపుపై రాష్ట్ర దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు శు భాకాంక్షలు. జట్టు సభ్యుల సమిష్టి కృషి, అకుంఠిత దీక్ష, పట్టుదలతో విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో 42 పరుగులతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన విశాఖ లోని ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని పంగి కరుణకుమారికి మనస్ఫూర్తిగా ప్రత్యేక అభినందనలు. కరుణ కుమారికి సహకరించిన పాఠశాల సిబ్బందికి అభినందనలు. కరుణ కుమారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రికెట్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించి అన్ని విధాల ప్రోత్సహించాం. ఈ మ్యాచ్‌లో కరుణకుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం. విభిన్న ప్రతిభా వంతుల ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాల కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందనేదానికి ఇదే నిదర్శమని మంత్రి డాక్టర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

**టిడిపి హయాంలోనే కొత్తపట్నం అభివృద్ధి: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**


**త్వరలో మండల కార్యాలయం నుంచి బీచ్ వరకు డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు**

**అట్టహాసంగా కొత్తపట్నం మండల రైతు సొసైటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం**



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కరించకపోతే నాయకుడే కాలేడని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తపట్నంలో రైతు సొసైటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే దామచర్ల అధ్యక్షత వహించారు. తొలుత మండల రైతు సొసైటీ చైర్మన్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కరించాలని అప్పుడే నాయకుడు అవుతాడని అన్నారు. నాయకులు అని చెప్పుకుంటూ తమ సొంత పనులు చేసుకుని పార్టీకి నష్టం కలిగించే వారు పార్టీకి అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థలు త్వరలోనే రాబోతున్నాయని వాటికి ఇప్పటి నుండి పక్కా ప్రణాళికతో కార్యకర్తలను ప్రజలను కలుపుకుంటూ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ అందరితో సమన్వయంగా ఉండాలని సూచించారు. ఏదో బస్టాండ్‌లో టీ తాగుతూ మాట్లాడుకుని వెళ్లిపోతే సరిపోదన్నారు. హౌసింగ్ నిర్మాణాలకు సంబంధించి రెవెన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే దృష్టి తీసుకొని రాగా ఆరేను పిలిపించి వెంటనే వారికి పోసిషన్ సర్టిఫికేట్ ఇచ్చే విధంగా చూడాలన్నారు. రెవెన్యూ అధికారుల పనితీరు

మిగతా 3లో







ఒంగోలు ఆటోనగర్‌లో రూ.10.94 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, ఉగ్ర, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.

# పుట్టపర్తి శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు



సూర్య ప్రతినిధి బాపట్ల : మానవ సేవే మాధవ సేవ అనే శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబా బోధన ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపిఎస్ కొనియాడారు. శ్రీ పుట్టపర్తి సాయిబాబా శతజయంతి వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ పుట్టపర్తి సత్యసాయి బాబా గారు 1926 నవంబర్ 23న ఉమ్మడి అనంతపురం జిల్లా పుట్టపర్తి గ్రామంలో ఈశ్వరమ్మ మరియు పెద్దవెంకమ రాజు దంపతులకు జన్మించారని తెలిపారు. చిన్న వయసు లోనే సత్యం, ప్రేమ, ధర్మం, శాంతి, అహింస వంటి విలువలను ప్రజలకు బోధించేందుకు జీవితాన్ని అంకితం చేశారన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే ఆయన బోధన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవాసంస్థల ఆధ్వర్యంలో పెక్కు విద్య, సేవ, దాన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 166 దేశాలలో 10,000 సత్యసాయి సేవా సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. అనేక వైద్య, విద్యాసంస్థలు స్థాపించి పేదలకు ఉచిత సేవలు అందిస్తున్నారని, గ్రామాలకు మంచినీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేసిన ఎమ్మెల్యే

చీరాల మేజర్‌న్యూస్: జమ్మూ – కాశ్మీర్ లో 26 వ తేదీన జరగనున్న నేష నల్ జూనియర్ టెన్ని – కాయిట్ ఛాంపియన్ షిప్ లో పాల్గొననున్న ఆంధ్ర ప్రదేశ్ టీమ్ కి ఆదివారం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య టి షర్ట్ బహు కరించి ఆవిష్కరణ చేసారు. భారతదేశ ఖ్యాతి ప్రఖ్యాతలను ప్రపం చానికి చాటేలా క్రీడాకారులు కృషి చేయాలని ఎమ్మెల్యే కొండయ్య తెలి పా రు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా టెన్ని కాయిట్ అసోసియేషన్ కార్యదర్శి బిరుదు కొల్లయ్య,చీరాల 1 వ వార్డు మాజీ కౌన్సిలర్ అనపర్తి వనజ పాల్గొన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన కరణం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ పరిధిలోని హరి ప్రసాద్ నగర్ 29వ వార్డు కౌన్సిలర్ బత్తుల అనిల్ కుమార్ మేనకోడలు రాజేశ్వరి మరియు వెంకటేష్ వివాహ వేడుకకు ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మరియు చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు హాజరైయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పాలేటి రామారావు కౌన్సిలర్లు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...



## ఘనంగా శ్రీ సత్యసాయి బాబా జయంతి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రముఖ ఆధ్యాత్మిక గురువైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలను ఆదివారం నిజాంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య హాజరై శ్రీ సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా బాబా సేవా సందేశాలను నర్రా సుబ్బయ్య స్మరించారు. అనంతరం నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా మానవ సేవనే మాధవ సేవ అనే బోధనతో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చారని, అయన చూపిన ప్రేమ, కరుణ, నిస్వార్థ సేవా మార్గం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, టీడీపీ టౌన్ అధ్యక్షులు ఖాదర్ బాబు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతన్న మీ కోసం సర్వేలో సహకరించండి



నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం పేరుతో సర్వే నిర్వహిస్తున్నామని స్థానిక మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నేడు అనగా సోమవారం నుంచి ఈ నెల 29 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించే సర్వేలో రైతులు తమ పూర్తి వివరాలను సిబ్బందికి అందజేసి సహకరించాలన్నారు. వ్యవసాయానికి సంబంధించిన తాజా పూర్తి సమాచారం కోసం ప్రతి రైతు ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఫార్మర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసికోవాలని సూచించారు.

## శ్రీ గౌతమి కళాశాలలో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు



చీరాల, మేజర్‌న్యూస్: విద్యార్థులందరూ చిన్నతనం నుండి సైన్సును అలవర్చుకొని బాగా చదువాలని తద్వారా శాస్త్రీయమైన ఆలోచనల పట్ల ఆసక్తి పెంచుకొని శాస్త్రీయ సమాజనిర్మాణం లో భాగస్వామ్యం కావాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కుర్రా రామారావు అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు స్థానిక శ్రీ గౌతమి కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులతో జాతీయ గీతం ఆలపించిన అనంతరం శ్రీ గౌతమి విద్యాసంస్థల అధినేత ఎం వెంకటేశ్వర్లు (ఎంవి) జాతీయ జెండాను, జెవివి జెండాను జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మూఢనమ్మకాలను విడనాటి విద్యార్థి దశనుండే శాస్త్రీయ ఆలోచనను పెంపొందించుకోవాలని తద్వారా జీవితంలో ఎంతో అభివృద్ధి చెందుతారు అన్నారు. విద్యార్థులలో మేధస్సును పెంచేదుకు జె వి వి ఏర్పాటు చేసిన చెకుముకి సంబరాల పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బల్లికురవ,పర్చూరు,కారంచేడు, మండలాల జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులు,ప్రైవేట్ పాఠశాలలో కుమార్ క్రియేటివిటీ అకాడమిక్ నిజాంపట్నం, లిటిల్ ఏంజెల్ పబ్లిక్ స్కూల్ బాపట్ల, సత్యం చిన్నగంజాం, మరియు విజ్ఞాన భారతి హై స్కూల్ చీరాల,విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కె మాల్యాద్రి,బి పిచ్చియ్య, బి సూరిబాబు, పి శ్రీనివాసరావు, గుమ్మా శ్రీను, రంగారావు,కుర్ర శ్రీను, చెమట వరప్రసాద్,లూకా, ఎం వెంకటేశ్వర్ రెడ్డి, దక్షిణామూర్తి,వెంకటేశ్వర రెడ్డి, హరిబాబు, పోతురాజు, వీరప్రసాద్, శివ నారాయణ పలువురు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఉల్లిపాలెంలో ప్రారంభించారు. శని వారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ నాయకత్వంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు దగ్గుమల్లి పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో సంతకాల కార్యక్రమం నిర్వహించారు. డిసెంబరు 3వ తేదీలోపు కోటి సంతకాలు పూర్తి చేసి గవర్నరుకు వినతిపత్రం అందజేయనున్నామని వైకాపా స్థానిక మండల కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ అన్నారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్ర టరీ నిజాంపట్నం కోటేశ్వరరావు, నియోజక వర్గ యువజన అధ్యక్షుడు దొంతిబోయిన కొండలురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్‌మోహన్, రాష్ట్ర సంయుక్త సెక్రటరీ చిత్రాల ఓబేదు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోపి, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సముద్రాల ప్రభుకిరణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సుబ్బారావు, రేపల్లె టౌన్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రేగులగడ్డ కమల్, రేపల్లె టౌన్ యువజన విభాగం అధ్యక్షుడు ఆల రాజ్‌పాల్, వైకాపా నాయకులు గొల్లా దుర్గాప్రసాద్, దాసరి ప్రసాద్, భాగ్యరాజ్, ఖాదర్‌వలి, ఈమని వెంకటేశ్వర్రావు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అద్దంకిలో సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు





అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం లోని సత్య సాయిబాబా మందిరం వద్ద శత జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరి గాయి. సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో నగర సంకీర్తన పల్లకి సేవ వంటి విశేష కార్యక్ర మాలు నిర్వహించినట్లు సేవా సమితి కన్వీనర్ చిన్ని శ్రీహరి రావు తెలిపారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ జరిగింది. సాయంత్రం వేళలో చిన్నా రుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో అలరించారు. చిన్ని హను మా, నాగసూరి రమేష్, నాగేశ్వరరావు, ఉన్నారు.



## శ్రీ ప్రసన్నాంజనేయునికి వెండి సర్వాంగం బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తికి మోదుగు రాంబాబు ధర్మపత్ని ఇందిరా దేవి వారి కుమారులు వెంకట శ్రీనివాసరావు, ఆంజనేయులు ,కుమార్తె, నాగా ంజలి లు వెండితో తయారు చేయించిన సర్వాంగమును బహుకరించారు. 1.700కేజీల బరువు గల ఈ సర్వాంగ మును పాలక మండలి అధ్యక్షుడు చుండూరు మురళి సుధా కర్ రావు సభ్యులు నూతి ప్రసాద్, పద్మజ, వెంకటరత్నం , అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మ నాయుడు ప్రధాన అర్చకులు కోటా లక్ష్మీనారాయణ లకు అందజేశారు. దీని ఖరీదు 3.23 లక్షలగా దాతలు తెలిపారు. దాత కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. అనంతరం దాతలను స్వామివారి చిత్రపటంతో పాలకమండలి సభ్యులు అర్చకులు సత్కరించారు.

## నేడు బాపట్లకు వేపాడ చిరంజీవి రాక



బాపట్ల, మేజర్‌న్యూస్ : గౌరవనీయులు ఎమ్మెల్సీ మరియు తెలుగుదేశం పార్టీజోన్3 కోఆర్డి నేటర్(బాపట్ల, పల్నాడు) వేపాడ చిరంజీవి రేపు అనగా సోమవారం బాపట్ల పార్లమెంట్ కార్యాలయానికి విచ్చేయుచున్నారు .కావున బాపట్ల పార్లమెంట్ పరిధిలోని(వేమూరు ,రేపల్లె, బాపట్ల, చీరాల, పర్చూరు ,అద్దంకి, సంతనూతలపాడు ) నాయకులు మరి యు కార్యకర్తలు ఏమైనా విషయాలు చర్చించదల్చుకుంటే రేపు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు వేపాడ చిరంజీవి అందుబాటులో ఉంటారు కావున తెలుగుదేశం కార్యకర్తలు మరియు నాయకులు వినియోగించుకోవాల్సిందిగా కోరుచున్నాము.



## శ్రీ సత్యసాయికి నివాళి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు ఆదివారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ రాం భూపాల్ రెడ్డి, హెల్త్‌ఆఫీసర్ వైష్ణవి, మేనేజర్ పి శ్రీహరి, ఆర్ఓ శ్రీనివాసులు, శానిటరి ఇన్స్పెక్టర్ ఎం శ్రీను, ఆంజనే యులు, పాల్గొన్నారు. సత్యసాయి బాబా సమాజానికి చేసిన సేవల గురించి మేయర్, కమిషనర్లు కొనియాడారు.

# సిపిఐ పోరాటాలను ఓటింగ్‌గా మార్చుకోవాలి

## సిపిఐ వందేళ్ల పండుగను విజయవంతంగా నిర్వహించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో బిజెపి మత భావాలను ప్రజలలో ఎక్కిస్తుంటే, సిపిఐ మాత్రం ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ఒంగోలు ప్రాంత వర్క్ షాప్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ప్రకాశం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు అధ్యక్షత వహించాలి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హరినాథ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ చరిత్రలో బిజెపి ఏనాడు ప్రజల పక్షాన పోరాడిన సందర్భాలు లేవన్నారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొనగా పోగా, తెల్లవారికి తొత్తులుగా వ్యవహరించారన్నారు. ప్రజా ఉద్యమాలను, స్వాతంత్ర ఉద్యమాన్ని నీరుగార్చెందుకు ప్రయత్నించారన్నారు. సిపిఐ మాత్రం వందేళ్ల చరిత్రలో స్వతంత్ర ఉద్యమంలో పాటుగా, ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన, రైతాంగ పక్షాన, మహిళల పక్షాన, వ్యవసాయ కార్మికుల పక్షాన, పేద ప్రజల పక్షాన ఎన్నో ప్రజా ఉద్యమాలు నడిపి, విజయాలు సాధించిన ఘనత ఉందన్నారు. అయితే నేడు అసలు స్వతంత్ర పోరాటంలోనే పాల్గొనని బిజెపి చరిత్ర మార్చేందుకు ప్రయత్నిస్తుందని, ప్రశ్నించే వారిని దేశద్రోహులు అంటుందన్నారు. సిపిఐ పోరాటాల కారణంగానే దేశంలో అనేక ప్రాజెక్టులు వచ్చాయని, బ్యాంకులు జాతీయ అయ్యాయని, కార్మికులకు రక్షణ చట్టాలు వచ్చాయన్నారు. గొంతు లేని పేదవాడికి చైతన్యం ద్వారా ప్రశ్నించడం నేర్పింది సిపిఐ అన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వ స్థలాలలో ఎర్రజెండాలు పాతి, పేదలకు సిపిఐ భూమి పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఐ సంతనూతల పాటు నియోజకవర్గం కార్యదర్శి నల్లూరి మురళి, కొండేపి నియోజకవర్గం కార్యదర్శి లక్ష్మి, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఒంగోలు ప్రాంత సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులపై సమీక్ష జరపాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బండ్లమూడి దాడి ఘటనలో గాయపడ్డ మాదిగలను పరామర్శించేందుకు సోమవారం జిల్లాకు వస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్, జిల్లాలోని బలవన్మరణ మృతుల కుటుంబాలను కూడా పరామర్శించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో మాదిగలపై అనేకసార్లు అగ్రకులం దాడి చేసిందన్నారు. బాధిత మాదిగలని పరామర్శించేందుకు జిల్లాకు వస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ దగ్గర ఇతర కులాల వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న మాదిగ యువకుల సమాచారం లేదా అని ప్రశ్నించారు. సోమవారం ఉదయం 10 గంటలకు బండ్లమూడి వచ్చి బాధిత మాదిగల ను పరామర్శించి నేరుగా తమ స్వగ్రామం తిరువూరుకు వెళ్ళిపోతారన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 అక్టోబర్ 27న సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న మాదిగ యువకుడు చింతల శీను కేసులో నిందితులను ఇంతవరకూ అరెస్టు చేయలేదన్నారు. బల్లికురవ మండలం చిన్న జమ్మల మడక గ్రామానికి చెందిన చింతల శీను భూమిని అధికార పార్టీ అగ్రకుల నాయకులు ఆక్రమించిన భూమి సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదన్నారు. చింతల శ్రీను మాదిగ ను పరామర్శించాల్సిన బాధ్యత ఎస్సీ కమిషన్కు లేదా అని ప్రశ్నించారు. కలెక్టర్ రాజాబాబు బండ్లమూడి మాదిగలకు అండగా నిలిచినట్టే, ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కూడా దేగరమూడి, చిన్న జమ్మలమడక, ఉప్పుగుండూరు, కనిగిరి సందర్శించి బాధితులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు, ఎస్సీ ఎస్టీల భూముల సమస్యలు, స్మశాన సమస్యలు, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ మీద సమీక్ష నిర్వహించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.



## గ్రానైట్ పరిశ్రమల సమస్యలను పరిష్కరిస్తాం

**మొదటి పేజీ తరువాయి** పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని ఆయన చెప్పారు. పరిశ్రమల స్థాపన వల్ల 17 లక్షల 50 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీడోల బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఒంగోలులో పారిశ్రామిక వేత్తలకు అందుబాటులో గనుల శాఖ కార్యాలయం ఏర్పాటుచేయ డంచాలా సంతోషమని చెప్పారు. ఈ కార్యక్రమంలోఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, సంతనూతల పాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలునగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్. రియాజ్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.జె.రాజశేఖర్, గ్రానైట్ పరిశ్రమల యజమానులు శిద్దా సుధీర్, చలువాది బదరినారాయణ, రవిచందర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

**మొదటి పేజీ తరువాయి** మార్చుకోవాలని సూచించారు. 2014-19 సంవత్సరంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో అభివృద్ధి పనులు జరిగాయి తప్ప వైసిపి పార్టీ చేసిన ఘనత ఏమీ లేదని విమర్శించారు. త్వరలోనే మండల కార్యాలయం నుండి బీచ్ వరకు డబల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. సొసైటీలో రైతుల పేర్లు చేర్చుకొని త్వరలో జరగబోయే సహకార సంఘ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హింసకు వ్యతిరేకంగా ప్రచార ఉద్యమాన్ని జయప్రదం చేయండి

## ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమాజంలో రోజురోజుకు మహిళలుపై పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు పక్షం రోజులపాటు హింసకు వ్యతిరేకంగా జరిగే ప్రచార ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా విస్తృత సమావేశం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు యస్.డి.షర్మిల అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న ఘోరాలు, క్రైమ్ రేటు విపరీతంగా పెరుగుతున్నదని అన్నారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార ఉద్యమాన్ని మహిళలపై హింసను వ్యతిరేకించేటువంటి వారందరూ బలపరచాలని, భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు జి. ఆదిలక్ష్మి, యస్.కె నాగూర్ కే ప్రసన్న, కె. రాజేశ్వరి, బి. పద్మకె ధనలక్ష్మి, పి. రత్నం, యస్.డి ఖాదరున్నీసా, పి.రత్తమ్మ, షేక్ మస్తాన్‌బి, పి.ప్రేమలత, రమీజ, ఎస్.డి అమీరున్నీస్సా, ప్రమీల, కె.శాంతకుమారి, పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అధికారులు శ్రీసత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీసత్య సాయి బాబా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస వంటి మానవ ధర్మాలను బోధించారని పేర్కొన్నారు. సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు, విద్య, తాగునీటి ప్రాజెక్టులు మరియు పలు సేవా కార్యక్రమాలు అందించడం విశేషమన్నారు. బాబా చూపిన సేవామార్గం అందరికీ అనుసరణీయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పిసిఆర్ సిఐ దుర్గాప్రసాద్, అర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాదర్‌బాబా మృతికి ఎపిడబ్ల్యుజెఎఫ్ సంతాపం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బేస్తవారిపేట మండల ఆంధ్రప్రభ విలేకరి షేక్ ఖాదర్ బాబా(49) మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ చిన్న కరీముల్లా, దాసరి సునీల్ సంతాపం తెలియజేశారు. సుదీర్ఘకాలం వార్త విలేకరిగా పనిచేసిన ఆయన ప్రస్తుతం ఆంధ్రప్రభలో కొనసాగుతున్నారన్నారు. షేక్ ఖాదర్ బాబా అందరితో కలుపుగోలుగా ఉంటారని, మంచి జర్నలిస్టుగా గుర్తింపు పొందారన్నారు. ఆయన అకాల మరణం ఎంతో బాధాకరమని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. షేక్ ఖాదర్ బాబా కుటుంబానికి ఎపిడబ్ల్యుజెఫ్ అండగా ఉ ంటుందని వారు తెలియజేశారు.

## టీచర్ల వివరాలు పంపించాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ బదిలీలు తదుపరి అన్ని మండలాల్లో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు చాలామంది మారినారు. వారి వివరములు జిల్లా పరిషత్ కార్యాలయానికి పిఎఫ్ షెడ్యూల్స్‌లో రిమార్కుల కాలంలో డీటెయిల్డ్‌గా బదిలీ అయినవారి వివరములు, విధులలో చేరిన ఉపాధ్యాయుల వివరాలు జిల్లా పరిషత్ కార్యాలయానికి పూర్తిచేసి పంపని వారు, పంపించాలని ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.వెంకట్రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.అమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.వి.జి కీర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్, ఐఫియా కౌన్సిలర్ పి.వి.సుబ్బారావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత మార్చి నెల నుండి ఇప్పటివరకు పిఎఫ్ షెడ్యూల్స్ పంపని వారు కూడా పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సత్యసాయికి ఘననివాళి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు ఆదివారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ రాం భూపాల్ రెడ్డి, హెల్త్ఆఫీసర్ వైష్ణవి, మేనేజర్ పి శ్రీహరి, ఆర్ఐ శ్రీనివాసులు, శానిటరి ఇన్స్‌పెక్టర్ ఎం శ్రీను, ఆంజనే యులు, పాల్గొన్నారు. సత్యసాయి బాబా సమాజానికి చేసిన సేవల గురించి మేయర్, కమిషనర్‌లు కొనియాడారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల మేజర్‌న్యూస్: చీరాల ఆదివారం చీరాల పట్టణం టలోని ది కిరాణా మర్చంట్స్ కళ్యాణ మండపంలో నూతన ంగా ఎన్నికైన టీడీపీ పట్టణ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు మద్దులూరి మాలకొం డయ్య హాజరైయ్యారు.తోలుతటీడీపీ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే కొండయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నూతన తెలుగుదేశం పార్టీ చీరాల పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన



దోగుపర్తి వెంకట సురేష్ తో మరియు కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆశయాలకు పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి ఉంటూ పార్టీ సభ్యునిగా క్రమశిక్షణతో ప్రజాసేవ భావంతో ఉండాలని తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను ప్రతిపత్తిని పర్యవేక్షించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తూ, విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఎమ్మెల్యేసూచించారుటీడీపీ పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూదోగుపర్తి వెంకట సురేష్ మాట్లాడుతూ పార్టీ విధివిధానాలకు అనుకూలంగా నడుచుకుంటానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, చీరాల తెలుగుదేశం పార్టీలోని వివిధ హోదాలో ఉన్న నాయకులు కూటమి నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శతజయంతి ఉత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రేడియోబావి దగ్గర ఉన్న శ్రీ సత్యసాయి ప్రేమ సుధామందిరంలో జరుగుతున్న భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి ఉత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 23 , 2025 న అధికారిక వేడుకలు నిర్వహించారు సత్య సాయిబాబా మందిర కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని సత్య సాయిబాబా ప్రతిమకు పూలమాల వేసి జ్యోతి వెలిగించి బాబా గురించి ప్రసంగిస్తూ ప్రేమ ,దయ,కరుణ, ఆధ్యాత్మిక కథ తన జీవితంలో విద్యావిధానం ఆయనను ప్రేమ, అన్ని సేవలుఅనే విధానంఆయనను దేవుడిని చేసి ఇతరులకు ఆదర్శంగా ఉండేవి. అనంతరం సత్య సాయి సంస్థ ద్వారా ఎమ్మెల్యే చేతుల మీదుగా పేదలకు అమృత కలశం, వస్త్రాలు పంపిణీ చేశారు చివరగా సత్యసాయి దేవాలయ కన్వీనర్ అనంత రామయ్య, కోటేశ్వరరావు, సభ్యులు ఎమ్మెల్యేని శాలువా, పూలమాల దేవుని ప్రతిమతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గిద్దలూరు మండలం తహసిల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, దప్పిలి భాస్కర్ రెడ్డి, దప్పిలి కాసిరెడ్డి ,పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, ముత్తుముల క్రిష్ణ కిషోర్ రెడ్డి, కోమరోలు, గిద్దలూరు మండల యంఇఓలు వెంకటేశ్వర్లు, అశ్వన్ కుమార్, పోలా నాగభూషణం రెడ్డి, దుత్తా బాలఈశ్వరయ్య, పిడతల రమేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షైక్ షెహన్ షావలి, కౌన్సిలర్ లోక్కు రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు బోయిలపల్లి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని ప్రతి వ్యక్తి సమాజంలో సేవ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆదివారం బాపట్ల పట్టణంలోని భీమా వారి వీధి నందు ఉన్న సాయి బాబా ఆలయం లో జిల్లా యంత్రాంగం మరియు భగవాన్ శ్రీ సత్యసాయి సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ని ప్రతి వ్యక్తి సేవ కార్యక్రమాలు చేయాల న్నారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.బాబా ఆధ్యాత్మిక బోధనలు మరియు మానవతా సేవలకు ప్రసిద్ధి చెందారని, చిన్నతనంలోనే తన ఆధ్యాత్మిక మిషన్‌ను ప్రకటించి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ అనే సూత్రాల ద్వారా మానవాళిని ఆధ్యాత్మికంగా పునరుజ్జీ వింపజేయాలనే సంకల్పంతో విశ్వ వ్యాప్తంగా తన బోధనలు, సేవలు చేయడం జరిగిందని తెలిపారు.సత్య సాయి బాబా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి గొప్ప కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి నందు బాబా ప్రశాంత నిలయము ఆశ్రమాన్ని స్థాపించారు. పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని అన్నారు. అంతకు ముందు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. సాయి బాబా భక్తులు భజనలు, భక్తి కీర్తనలు పలువురు సాయి సేవా బృందం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ.గంగాధర్ గౌడ్, డి యం,హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, పిడీలు డ్వామా,ఐ సి డి ఎస్,హౌసింగ్, విజయలక్ష్మి, రాధామాదవి,వెంకటేశ్వర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డి డి రాజదేబోరా,డి ఈ ఓ.పురుషోత్తం, ఆర్డీఓ పి.గ్లోరియా, తహశీల్దార్ షేక్ సలీమా,సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రసాద్,సుబ్బారావు విజయ,లక్ష్మమ్మ, సత్య సాయి సేవా సమితి సభ్యులు, పలువురు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చా రామాంజనేయులకు మహానంది పురస్కారం



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కల్లం వారి పాలెం గ్రామ నివాసి బ్రహ్మశ్రీ మచ్చా రామాంజనేయులు వడ్రంగం , శిల్పకళా రంగంలో విశిష్టమైన కృషి కి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక,జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఠాగూర్ గ్రంథాలయం విజయవాడ వేదికగా శ్రీ మండలి వెంకటకృష్ణారావు శతజయంతి 2025- 26 అంతర్జాతీయ తెలుగు భాష సాహితీ సంస్కృతిక ఉత్సవాలలో మచ్చా రామాంజనేయులు వడ్రంగం మరియు శిల్పకళా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు చేస్తున్నందుకు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారాన్ని అందు కున్నారు. ఈ పురస్కారాన్ని శ్రీ పోలోజు రాజ్ కుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో పంతుల వెంకటేశ్వరరావు శారదా స్రవంతి అధ్యక్షులు పోలవరపు కోటేశ్వరరావు కళా స్రవంతి కార్యదర్శి నారాయణ రావు గారు మండల విశ్వ బ్రాహ్మణ అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి తక్కె ళ్ళ పాటి నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మచ్చా రామాంజనేయులు జాతీయ పురస్కారం పొందడం పట్ల మండల విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు, సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## హ్యాపీ సండే కార్యక్రమంలో కలెక్టర్ వినోద్‌కుమార్



**సూర్యప్రతినిధి, బాపట్ల**

ఆదివారం సాయంత్రం బాపట్ల పట్టణంలోని భవనారాయణ స్వామి ఆలయం వద్ద పుర పాలక సంఘం ఆధ్వర్యంలో హ్యాపీ సండే .సంతోషం సందడి మరియు ఆరోగ్యం, ఆనం దం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హ్యాపీ సండే కార్యక్రమంలో పట్టణ ప్రజలు భాగస్వామి కావాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్ తో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని అందులో భాగంగా హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇకపై పట్టణంలో ప్రతి ఆదివారం సాయంత్రం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల బాలబాలికల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయని తెలిపారు. రానున్న ఆదివారం రోజు సాంస్కృతి కార్యక్రమాల లో పాల్గొనదలచిన బాలబాలికలు ముందుగానే మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న వివిధ రకాల కళారూపాలను ప్రదర్శించు కొనడానికి హ్యాపీ సండే కార్యక్రమం మంచి వేదికని తెలిపారు. ఇక్కడ ప్రదర్శించిన బాల బాలికలకు సర్టిఫికెట్ అందజేయడం జరుగు తుందని దాని ద్వారా రాష్ట్రస్థాయి లో కూడా పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ల బాల బాలి కలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పుర ప్రజలను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే నరేంద్రవర్మ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఖాజీపాలెం గ్రామంలోని అరవింద్ ఆశ్రమంలో గల శ్రీ సత్య సాయి ఆరోగ్యం మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ లు పాల్గొని శ్రీ సత్య సాయి బాబా సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం శ్రీ సాయి ఆరోగ్యం మల్టీ స్పెషాలిటీ వైద్యశాలకు 2026 జనవరి నుంచి తన జీవితకాలం పాటు ప్రతి ఏడాది లక్ష రూపాయలు చొప్పున విరాళంగా అందించినట్లు బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ కరుణ్ రాజు డాక్టర్ మంతెన నరసరాజు, వేగేశన కిషోర్ కుమార్, బాపూజీ రాజు, గోకరాజు సుబ్బరాజు, అల్లాపురం గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు, లక్కం రాజు వెంకటపతిరాజు తదితరులు ఉన్నారు.



## పుష్పాలంకరణ వేడుకలో ఎంపిపి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం సిఎస్ పురం పట్టణంలో జరిగిన మన్నేపల్లి రవికుమార్ కుమార్తె కుమారి లక్ష్మీవర్షిణి పుష్పాలంకరణ వేడుకల్లో మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, మన్నేపల్లి సురేష్, సర్పంచ్ బొట్లా చిరంజీవి, యస్.పి.నాయుడు, బోయిన మల్లికార్జున, పులిమి ఆదినారాయణ, బోయినరాయుడు, రేనాటి నారాయణ తదితరులు ఉన్నారు.

# సేవా భావమే నిజమైన దైవత్వం: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దయ్యం శ్రీ సత్య సాయి బాబా అని, సత్యం ధర్మం శాంతి ప్రేమ అహింస సిద్ధాంతాలతో నూతన అధ్యాయం ప్రారంభించారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి మున్సిపల్ కార్యాలయం నందు జరిగిన శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాలలో డాక్టర్ లక్ష్మీ పాల్గొని సాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి శుభాకాంక్షలును తెలిపారు. ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి. ఇవే ప్రతి మనిషి జీవన ప్రయాణానికి అసలు దీపాలు అని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలును డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఆయన నలకొల్పిన 102 పాఠశాలలో 60 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని రెస్ట్ ఆసుపత్రుల ద్వారా మూడు వేల మందికి ప్రతిరోజు వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, టౌన్ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, టిడిపి నాయకులు కాట్రాజు నాగరాజు, పసుపులేటి దత్తాత్రేయ జూపల్లి కోటేశ్వరరావు, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేదల పెన్నిధి సీఎం సహాయనిధి

**- ఎల్.ఓ.సి చెక్కు అందజేసిన గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి సీఎం సహాయ నిధిని రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపేట వేశారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద ఆదివారం దర్శి పట్టణం కు చెందిన పొద్దుటూరి రసూల్ బికి అనారోగ్య కారణంగా ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,50,000 రూపాయల ఎల్.ఓ.సి చెక్కుని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, కౌన్సిలర్ వలి బాబు, కాట్రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా జనసేన

దర్శి, మేజర్‌న్యూస్: జనసేన కార్యకర్తల కు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్యకర్తల సంక్షేమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొత్తపేట వేశారని యం.ఎల్.సి కె.నాగబాబు అన్నారు. దర్శి నియోజకవర్గంలోని దర్శికి చెందిన ఆర్ వెంకటేశ్వర్లు తాళ్లూరు మండలం చెందిన పుప్పాల మణికంఠ దొనకొండ మండలానికి చెందిన పేలిక నాగార్జున కుటుంబాలకు యం.ఎల్.సి కె.నాగబాబు, ఓడా చైర్మన్ షేక్ రియాజ్ ఆధ్వర్యంలో ప్రమాద బీమా 5 లక్షల రూపాయలు చెక్కుల ను అందచేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ నాయకులు పుప్పాల పాపారావు కల్లూరు వెంకట్రావు వాలంటరీ యన్నగిరి కోటేశ్వరరావు, కల్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాలుగుళ్ళ వివాహ వేడుకలో దారపనేని, బైరెడ్డి




పామూరు, మేజర్‌న్యూస్: శ్రీశైలం ప్రాజెక్టు ఎలక్ట్రికల్ రిటైర్డ్ ఇంజనీర్ ఈఈ పాలుగుళ్ళ శ్రీరాములు రెడ్డి కుమారులు పాలుగుళ్ల శ్రీ హర్ష, ముళ్ళపూడి సౌమ్య ల వివాహ వేడుకలు హైదరాబాద్‌లోని ఎస్పి ఆర్ శ్రీరస్తు కన్వెన్షన్ హాలులో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, ఒమీగ విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మలిరెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, బైరెడ్డి గోపాల్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సాంబిరెడ్డి, పత్తి దేవదాసు, కొండా రవీంద్ర రెడ్డి, దుగ్గిరెడ్డి గురువారెడ్డి, పాలుగుండ్ల వెంకట నర్సారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వీరారెడ్డి, జక్కం నర్సారెడ్డి, పాలుగుళ్ల కుటుంబ సభ్యులు, ముళ్ళపూడి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోబిలాషులు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి నేత కుమార్తె పుష్పాలంకరణ వేడుకలో నాయకులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి రవికుమార్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె కుమారి లక్ష్మీవర్షిణి పుష్పాలంకరణ వేడుకల్లో మండల టిడిపి నాయకులు పలువురు పాల్గొని కుమారి లక్ష్మీవర్షిణిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాల కొండయ్య, దొర తిరపతయ్య, బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకటకొండయ్య, పోకల రవిచంద్ర, జి.హెచ్ నాయుడు, మహబూబ్ బాషా, జివియస్ తదితరులు ఉన్నారు.

## హ్యాండ్ బాల్ పోటీలకు చాకిచర్ల విద్యార్థి ఎంపిక



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీ యస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జనార్ధన్ రావు ఆదివారం తెలిపారు. ఈ నెల 25 నుండి 29వ తేదీ వరకు కర్ణాటకలోని తుమ్మూరులో జరుగు జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 హ్యాండ్ బాల్ పోటీలకు 10వ తరగతి చదువుతున్న సూరగాని గోకుల్ చందు ఎంపికైనాడు. ఈనెల 3 నుండి 5వ తేదీ వరకు తెనాలిలో జరిగిన అండర్-17 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహించి జిల్లా జట్టులో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. ఎంపికైన విద్యార్థినికి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సుధాకర్ రావు, గామస్తులు అభినందించారు.

## లక్ష్మీవర్షిణిని ఆశీర్వదించిన బోయళ్ల, నాయకులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం సిఎస్ పురం పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు మన్నేపల్లి రవికుమార్ కుమార్తె లక్ష్మీవర్షిణి పుష్పాలంకరణ వేడుకల్లో సొసైటీ మాజీచైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, పలువురు నాయకులు పాల్గొని కుమారి లక్ష్మీవర్షిణిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోయళ్ల, మన్నేపల్లి శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ తోట నారాయణ, టి.అశోక్ నాయుడు, డి.మల్లికార్జున, రేనాటి వెంకటేశ్వర్లు, బోయళ్ల ఆదిరెడ్డి, బి.రామకృష్ణారెడ్డి, మన్నేపల్లి మహేంద్ర, ఎస్పి నాయుడు, శివారెడ్డి పలువురు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గాయత్రి హెూమ పూజలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.విశ్వ శ్రేయస్సు, విశ్వశాంతి కోసం గాయత్రి హెూమ యజ్ఞాలు చేస్తున్నామని చీరాల శ్రీరామ హంస సహ్యాద్రి ఆశ్రమ నిర్వహకులు సుమంగళి అన్నారు. కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో శ్రీరామ హంస సహ్యాద్రి ఆశ్రమ ఆధ్వర్యంలో గాయత్రి హెూమ యజ్ఞాలు నిర్వహించారు.12 హెూమములు ఏర్పాటు చేసి 36 మంది దంపతులు హెూమం చేశారు.ఈ సందర్భంగా సుమంగళి ప్రస్తుతం ప్రకృతి వైపరీత్యాలు అయిన భూకంపాలు,వరదలు,అగ్నిప్రమాదాలు, తుపానులు, వైరస్, యాక్సిడెంట్ లు,యుద్ధాలు మొదలైనవి విజ్రంభిస్తున్నాయన్నారు.విపత్కర పరిస్థితులను గాయత్రి మహా యజ్ఞాల ద్వారా అధిక మినచ్చవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, పెనుమెత్స బాపిరాజు,పార్వతమ్మ,కాటూరి వెంకటేశ్వరరావు,పెదమల్లు ఉదయ చంద్రరావు,సుజాత ,ఉప్పె నరసింహారావు,రాజ్యలక్ష్మి,తవ్వా స్వామి సత్యవతి, గాదె కోటేశ్వరరావు రాజ్యలక్ష్మి, రామ్మోహన్ రావు,నీరజ,మణి, ప్రసన్న ,వల్లభాయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే




పామూరు, మేజర్‌న్యూస్: అభయాంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజల సంక్షేమం కోసం కృషి కొనసాగిస్తానని కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దొడ్డ వెంకటపల్లిలోని అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థాన నిర్వాకులు శాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షుడు గట్ల కొండారెడ్డి, మన్నే నరసింహులు, కావేరి రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## నిశ్చయతాంబూలాల వేడుకలో గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలులో జరిగిన నిశ్చయ తాంబూలాల వేడుకలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఒంగోలులోని సాయి ఐ.టి.ఎ కన్వెన్షన్ హాల్ నందు మండవ మురళి కృష్ణ - సవిత దంపతుల కుమారుని నిశ్చయ తాంబూలాలు వేడుకలో డాక్టర్ లక్ష్మి పాల్గొన్నారు. నూతన వదూవరులు సాయి సుందర్ - డాక్టర్ వర్షితల నిశ్చయ తాంబూలాలు వేడుకలో పాల్గొని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దర్శి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ అమ్మవారికి ఆదివారం విశేషాలు కన్నా విశేష అలంకరణ భక్తులు చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు. దేవాలయాన్ని దేవాలయ ప్రాంగణాన్ని భక్తులు వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింపజేశారు. దర్శికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం వివిధ రకాల పూలతో శ్రీ లక్ష్మీ అమ్మవారిని దేవాలయాన్ని అలంకరింప చేస్తుంటాడు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల తీర్చడానికి సుమారు 75 వేల రూపాయల వ్యయంతో వాటర్ ట్యాంక్ ను హరీష్ ఏర్పాటు చేశారు.

# విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని శాస్త్రీయ దృక్పథంతో ఎదగాలని దర్శి డియస్పి బి.లక్ష్మి నారాయణ కోరారు. దర్శిలోని ర్యూన్సీ విద్యాసంస్థల క్యాంపస్ నందు జరిగిన జనవిజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహ, నైతిక విలువలు, క్రమశిక్షణ కలిగి ఉన్నత స్థానానికి ఎదగడానికి కృషి చేయాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు యు.వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ర్యూన్సీ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ పి.కోటిరెడ్డి, జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ టి.చెన్నకృష్ణ, యం.ఇ.ఓలు మాలకొండయ్య, బి.రమాదేవి, డాక్టర్ నవీన్, డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, జెవివి జిల్లా ప్యాట్రన్ కె. సుబ్రహ్మణ్యం, జెవివి రాష్ట్ర



ఉపాధ్యక్షులు సిహెచ్ జయప్రకాష్,జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.స్వరూపరెడ్డి, వి.మాల కొండారెడ్డి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కోశాధికారి బి తిరుపతయ్య, జిల్లా నాయకులు యస్.కె.ఖాజా హుస్సేన్,జడ్ రమణయ్య, బి.దేవ ప్రసాద్,కె.వి. రమణారెడ్డి(జెవివి మండల అధ్యక్షులు), షేక్ బషీరున్నీసా బేగం, డాక్టర్ బి శరత్, యన్.టి.వెంకటేష్,రంగారెడ్డి, విశ్వరూపం, రఫీ, విజయభాస్కర్,యూటీయఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీనివాస్, డైఫి నాయకులు పిచ్చయ్య పాల్గొన్నారు.

**జిల్లా స్థాయి చెకుముకి పరీక్షలలో విజేతలు**

జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పరీక్షల నిర్వహకులు బి.తిరుపతయ్య పరీక్షల ఫలితాలను ప్రకటించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రభుత్వ,ప్రైవేటు ఉన్నత పాఠశాలల నుండి 54 బృందాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ కాకర్ల(మర్రిపూడి మండలం) ప్రథమ, కెజిబివి (పామూరు) -ద్వితీయబీ ఎ.పి. మోడల్ స్కూల్, కనిగిరి-తృతీయ స్థానాలు సాధించినవి. ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల విభాగంలో సూర్య విద్యా నికేతన్ (గిద్దలూరు)-ప్రథమ, నారాయణ పబ్లిక్ స్కూల్ (ఒంగోలు) -ద్వితీయ, సన్ షైన్ హై స్కూల్, పొదిలి -తృతీయ స్థానాల్లో నిలిచాయి. చెకుముకి విజేతలకు డిఎస్పి బి.లక్ష్మీనారాయణ, జెవివి నాయకులు, దాతల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.




## కోడిపందేల స్థావరంపై పోలీసులు దాడులు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలం పిట్టువారి శివా రులో ఫారెస్ట్ భూమిలో ఆదివారం నిర్వహిస్తున్న కోడి పంధాల స్థావరంపై ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్, వేటపాలెం ఎస్సై జనార్ధన్ సిబ్బంది తోసం యుక్తంగా దాడులు చేశారు. ఈ దాడులలో. కోడి పంధాలు ఆడు తున్న ఏడు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి మూడు బైక్ లు,5,100 రూపాయిల నగదును స్వాధీనం చేసుకున్నారు.కోర్టు లో హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు.డ్రోన్ నిఘా కెమెరా సహాయం తో కోడి పంధాల స్థావరాన్ని గుర్తించడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పేకాట, కోడి పంధాల వంటి జూదలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



## గిరిజనులకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతయపాలెం కాల్వ పక్కన ఉన్న 25 గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎండి మోహిద్దీన్ బేగ్ చేపట్టారు.అతావుల్లా బేగ్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి అందిస్తున్నామని నిర్వాహకులు మోహిద్దీన్ బేగ్ తెలిపారు.ఈ సందర్భంగా మొహిద్దీన్ మాట్లాడుతూ చలికాలంలో తన వంతుగా పేద ప్రజలకి సహాయం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషు, సామాజిక సేవ తత్పరులు ఇనకొల్లు పోలీసు రావు, ఏం పరమానంద కుమార్, దుప్పలపూడి రాజశేఖర్,దమ్మనవారిపాలెం మాజీ సర్పంచ్ ప్రసాద్ , నాగరాజు,కర్లపాలెం మాజీ ఉప సర్పంచ్ అజీమ్ ఖాన్, మామిదాల రామాంజనేయులు, ఆంజనేయులు, కలసిబాబు పాల్గొన్నారు.



## సత్యసాయి జయంతి వేడుకల్లో బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పుట్టపర్తి సత్య సాయి బాబా శత జయంతి వేడుకల్లో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జయంతి వేడుకలులో స్వామి వారిని దర్శనము చేసుకొని ఆయన చూపిన సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దేశప్రజల ఆయన దీవనలు ఎల్ల వేళలా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా మాజీ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాచర్ల కాసులు, మాజీ ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్ల, కొప్పుల నర్సింహులు, ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు, రామ చంద్రుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## స్టూడెంట్ ఎమ్మెల్యేగా కొండ మంజులూరు విద్యార్థి ఎంపిక

పంగులూరు, మేజర్ న్యూస్: రాజ్యాంగ దినో త్సవ సందర్భంగా నిర్వహించుతున్న మాక్ అసెంబ్లీ కు అద్దంకి నియోజకవర్గ స్టూడెంట్ ఎమ్మెల్యేగా శ్రీ రావుల జానకి రామయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమంజులూరులో తొమ్మిదవ తరగతి విద్యార్థి కె.జాకబ్ జపాన్ శాస్త్రి ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం ఐ అనిత అన్నారు. ఎంపికైన విద్యార్థిని హెచ్ఎం అనిత, ఉపాధ్యాయ బృందం, మండల విద్యాశాఖ అధికారులు నాగభూషణం వీరాంజనేయులు , గ్రామ నాయకులు చింతల సహదేవుడు, వెంకట్రావు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు అభినందించారు.



## ఘనంగా సత్యసాయి బాబా జయంతి వేడుకలు

కొండపి, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీడీఓ బి రామాంజినేయులు సత్య సాయి బాబ జయంతి వేడుకలు సందర్భంగా మాట్లాడారు సత్య సాయి బాబ జయంతి ప్రపంచవ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటున్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవ విలువలను బోధించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలను అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. సత్య సాయి బాబా అన్ని మతాల ఐక్యతను నొక్కిచెప్పారు సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవ విలువలను బోధించారు. ఈ సందర్భంగా భక్తులు ఆయనకు నివాళులర్పిస్తూ, ఆయన బోధనలను స్మరించుకున్నారు. విద్య యొక్క అంతిమ లక్ష్యం ప్రేమ అని ఆయన చెప్పిన మాటలను గుర్తుచేసుకుంటూ, ప్రేమ, సేవ, ధర్మం ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొండపి సాయి బాబ కమిటీ మెంబర్స్ ఎంపీ డీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలలో మెడబలిమి

పామూరు, మేజర్‌న్యూస్: శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ ముక్కు కవిత గోశాల చైర్మన్ మెడబలిమి వెంకట్రావు ఎంపీపి చైర్మన్ తెలిపారు. కుమారుడు సాయి ప్రతాప్ సింహ కలిసి వెంకటరావు మాట్లాడుతూ మన ముందు నడయాడిన దైవం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా ఆయన చూపిన సేవా మార్గాన్ని స్మరించుకుందాం అన్నారు. సమాజ సేవ, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గం, అసాధారణ శక్తులు, సమస్యకు పరిష్కారంతో సత్యసాయి కోట్ల మంది జీవితాలను ప్రభావితం చేశారన్నారు. పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి కేంద్రంగా మార్చారని అందరినీ ప్రేమించు అందరినీ సేవించు అంటూ మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఆచరించి నిరూపించారు అని మెడబలిమి వెంకటరావు అన్నారు.



## టిడిపి విజయ సాధనకు గ్రామాల్లో వ్యూహం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేందుకు గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్షుల సభ్యుల ద్వారా గ్రామాల్లో సంక్షేమ అభివృద్ధి పనులు చేపట్టి పార్టీకి పటిష్టమైన బలాన్ని చేకూర్చేందుకు నియోజకవర్గ ఇన్చార్జి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా మండలంలో త్రిపురాంతకం. గణపవరం. చెరువు కొమ్ము సుగాలి తండా జీ.ఉమ్మడివరం, రాజుపాలెం సోమేపల్లి కంకణాలపల్లి వెల్లం పల్లి గొల్లపల్లె దూ పాడు నడిగడ్డ తదితర గ్రామాల్లో వైయస్సార్ పార్టీకి గట్టి పట్టు ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ అక్కడ సరికొత్త వ్యూహంతో స్థానిక సంస్థల్లో తెలుగుదేశం పార్టీ మద్దతు దార్లు విజయం సాధించేందుకు ఆయా గ్రామాల నాయకులతో ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సరికొత్త వ్యూహంతో కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉండి పార్టీ విజయం సాధించేందుకు కృషి చేస్తున్నారు కాగా తెలుగుదేశం పార్టీకి మండలంలో మేడిపి ఎండూరి వారి పాలెం, కొత్త అన్న సముద్రం, ముడి వేముల, మిరియంపల్లి, ఒడ్డుపాలెం తదితర గ్రామాల్లో తెలుగుదేశం పార్టీకి గట్టిపట్టు ఉంది. గతంలో జరిగిన ఎన్నికలకు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు గల తేడాను సరిదిద్ది మండలంలో తెలుగుదేశం పార్టీకి ఎదురు లేని విధంగా పార్టీ నడిపించేందుకు వ్యూహం జరుగుతుంది. స్థానిక సంస్థలు ఎన్నికలు జరగబోయే లోపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఉన్న గ్రామాల్లో సిసి రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తెలుగుదేశం పార్టీ విజయం సాధించేందుకు సులువైన మార్గం ఉన్నదని మండల నాయకులు ఇన్చార్జి దృష్టికి తీసుకెళ్తే ఆయన కృషి ఫలిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## నారాయణస్వామిని దర్శించుకున్న కూటమి నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,పలువురు నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా నారాయణ స్వామికి ప్రత్యేక పూజలుచేసి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజ నరసింహాబాబు సూచనలమేరకు అర్చకులు దేవస్థానం సిబ్బంది టిడిపి కూటమి నాయకులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా, జిల్లాషీప్ సొసైటీ ప్రతినిధి తోడేటి గోపి, గణపా సురేష్, పఠాన్ ఖాజా తదితరులు ఉన్నారు.



## కాలువలోకి దూసుకువెళ్లిన కారు - వ్యక్తి సురక్షితం

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అద్దంకి నార్కెట్పల్లి హైవేపై కొమ్మలపాడు వద్ద ప్రమాదవశాత్తు కాలువలోకి కారు పల్టీలు కొట్టిన ఘటన చోటు చేసుకుంది సంతమాగులూరు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపిన సమాచారం మేరకు వినుకొండకు చెందిన కనిగిచర్ల పవన్ కళ్యాణ్ ఏపీ 07cn0118 అనే నెంబర్ కల షిఫ్ట్ డిజైర్ కారు లో బాధితులు నరసరావుపేట నుండి ఒంగోలు వైపు వెళ్తుం డగా కొమ్మలపాడు వద్ద ఏబీసీ కెనాల్ వద్దకు రాగానే ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి కారు పల్టీలు కొట్టుకుంటూ ఏ బి సి కెనాల్ లోకి దూసుకుపోయింది అక్కడ అయ్యప్ప స్వామి మాలలో ఉన్న స్థానిక యువకులు వెంటనే స్పందించి తాడు సాయంతో యువకుడిని ఒడ్డుకు చేర్చి ప్రాణాలు కాపాడారు తరువాత క్రేను సహాయంతో కారును బయటకు తీసి షోరూమ్ కు తరలించినట్టు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు వెంటనే స్పందించి ప్రాణాలు కాపాడిన యువకులకు ఎస్ఐ అభినందనలు తెలిపారు.

# సమానత్వమే భగవాన్ సత్యసాయి తత్వం





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రేమతత్వమే మానవత్వం సమానత్వమే సాయి తత్వం అని రాష్ట్ర రెవె టన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలిపారు. ఆదివారం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురు గల శ్రీ సత్యసాయి బాబా వారి ఆలయం లో బాబా వారి శత వర్ష జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి ప్రతి మనిషి జీవిత పరమార్ధం అని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు.ప్రేమతత్వమే మానవత్వం సమానత్వమే సాయి తత్వం అని చాటి చెప్పిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా విద్య, వైద్య, ప్రజావసరాలు తీరుస్తూ సేవాభావమే దైవత్వం అని నిరూపించారు సత్యసాయి భగవాన్ చూపిన మార్గంలో పయనిస్తూ ప్రజాసేవకు అంకితమైన కోట్లాదిమంది భక్తులు సత్యసాయి ప్రతిరూపాలు అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ టీడీపీ అధ్యక్షులు మేకా రామకృష్ణ, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, రేపల్లె నియోజకవర్గం బి సి సెల్ అధ్యక్షులు పంతాని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఆదివారం వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామి వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి వివిధ ప్రాంతానికి 1231 మంది హాజరయ్యారు. వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశామని,షుగర్ వ్యాధి బాధితులు ఎక్కువ సేపు వేచి ఉండ కుండా వేగంగా వైద్య పరీక్షలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి త్వరగా పరీక్షలు చేసినట్లు తెలిపారు. విస్తృత ఏర్పాట్లతో వచ్చిన వారందరికీ మందులు అందించినట్లు తెలిపారు.వైద్య శిభిరంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపా ధ్యక్షులు కె కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, కె లింగరాజు, మోహన్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహి ళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేసారు.



## శ్రీసత్య సాయిబాబా శత జయంతి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ భగవాన్ పుట్టపర్తి సాయిబాబా 100వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ప్రకాశం జిల్లా, తర్లుపాడులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కె.కె.కిషోర్‌కుమార్ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, సాయిబాబా చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సాయిబాబా బోధనలు, మానవసేవకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. సాయిబాబా చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్.ఐ శ్రీచరణ్, సీనియర్‌అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి, టైపిస్ట్ నారాయణ రెడ్డి, వి.ఆర్.ఓ.లు, వి.ఆర్.ఏ.లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి అనర్థం





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణానికి ఎంతో అనర్థం వాటిల్లుతుందని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం దాసు సూచించారు. ఆదివారం శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లె జాతీయ సేవా పథకం వాలంటీర్లు కళాశాల దత్తత గ్రామం బేతపూడిలో మండల పరిషతి అప్పర్ ప్రైమరీ స్కూల్ లో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. రెండవ రోజు న ప్లాస్టిక్ నిషిద్ధం అనే అంశంపై సర్వే నిర్వహించి గ్రామంలో ప్రతి గృహం ప్రతి షాపులో ప్లాస్టిక్ సంచులు వాడ రాదని దాని పై అవగాహన ను కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల న క్యాన్సర్ వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్‌లు పాల్గొన్నారు.



## శ్రీనివాసరెడ్డి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరులో శ్రీనివాస్ జి.స్వామి, లక్ష్మీ దంపతుల చేతుల మీదుగా పిట్టు. శ్రీనివాసరెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ మరియు భిక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. పూజలో అయ్యప్ప స్వాములు, వెంకటేశ్వర స్వాములు, భవానీలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బిక్ష కార్యక్రమంలో సివిల్ స్వాములు కూడా పాల్గొని దాత కుటుంబాన్ని ఆశీర్వదించటం జరిగింది. కార్యక్రమంలో గురు స్వామి వాలి. నరసింహ మూర్తి రెడ్డి, పంతులుగార్లు యడవల్లి. తరుణ్ బాబు, నల్లూరి శివ సుబ్రహ్మణ్యం డాక్టర్. ఫజల్ రెహమాన్, స్వాములు అక్కల. శ్రీనివాస్ రెడ్డి, కావూరి సాంబిరెడ్డి, ఉదయ్ రెడ్డి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎన్నికైన దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: కష్టాన్ని నమ్ముకుని శ్రమించే నేతన్నలకు అండగా ఉంటూ వారికి ఇబ్బందులు వస్తే ముందు ఉండి వారి కష్టాన్ని తన కష్టంగా భావించే వ్యక్తి తెలుగుదేశం పార్టీ సీనియర్, నాయకులు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, ఆరుంబక వీవర్స్ సొసైటీ అధ్యక్షులు దివి రాంబాబు. ఆయన అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలియ అన్న సత్రం ధర్మకర్తల మండలి సభ్యులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పద్మశాలి సంఘం పెద్దలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి దివి శ్రీనివాసరావు, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎమ్మార్ కే మూర్తి, చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ కందులు వెంకటేశ్వరరావు, విశ్వం శెట్టి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, టౌన్ అధ్యక్షులు సొంటి సుబ్బయ్య, విన్న కుంటి రామారావు, ఓరుగంటూ శివ నాగేంద్రం, పెనుమర్తి రత్తయ్య, అందే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## శతజయంతి వేడుకలతో తహసీల్దార్

పామూరు, మేజర్‌న్యూస్: సాయి బాబా చెప్పిన ప్రేమ-సేవల మార్గం నేటికీ కాదు యుగయుగాల పాటు మానవతను నడిపించే శాశ్వత దీపం మనిషి మనిషిని ఆదుకోవడమే నిజమైన భక్తి అని తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి దీపప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆర్. వాసుదేవరావు మాట్లాడుతూ సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస ఇవి బాబా ప్రపంచానికి ఇచ్చిన ఐదు అమూల్య బోధనలు అన్నారు. ఆర్ఐ. అజయ్ కుమార్, వీఆర్వోలు, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), దేవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో సత్యసాయి శతజయంతి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు తహసీల్దార్ కార్యాలయంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సేవా మార్గంలో ఎల్లప్పుడూ ముందుండే సత్యసాయి సేవా కమిటీ ప్రజల్లో సేవ భావనను పెంపొందిస్తూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం శ్రీ సత్య సాయి జయంతిని ప్రభుత్వ పండుగగా గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో శతజయంతి వేడుకలు నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ కార్యాలయంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, గజ్వల్లి భాస్కరరావు, మేడికొండ లక్ష్మణరావు, కొరుకులూరి కుమారు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కేసనపల్లి బక్కయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు, భాష టిడిపి నాయకులు మరియు తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బాపట్ల ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రకాశం జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీగా నియమించబడ్డారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా ఎస్పీగా ఉన్న వి. హర్ష వర్ధన్ రాజు డిసెంబర్ 2 వరకు సెలవులో ఉన్నారు. కావునా ఆ సమయంలో బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రకాశం జిల్లాకు ఇన్‌చార్జ్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరిం చినట్లుగా బాపట్ల జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఓ ప్రకటనను విడుదల చేశారు.

## పాత రథం వేలంపాటను వెనక్కు తీసుకున్న దేవాదాయ శాఖ కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని 1500 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భావన్నారాయణ స్వామి దేవాలయంలో ఉన్న పాత రథాన్ని వేలంపాటకు పెట్టాలని నిర్ణయించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్ణయం పై స్థానిక భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రథాన్ని డబ్బుల కోసం వేలం పాట పెట్టడం సరికాదని భక్తులు మనోభావాలు దెబ్బతినే విధంగా చర్యలు ఉన్నాయని వెంటనే దేవాదాయ శాఖ పునరాలోచించి వేలాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో దేవాదాయ శాఖ కమిషనర్ భక్తుల మనోభావాలను అనుసరించి బహిరంగ వేలం ద్వారా విక్ర యించడం లేదని తదుపరి ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.

## చెకుముకిలో సత్తాచాటిన విద్యార్థులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: దర్శిలోని ఝాన్సి విద్యా సంస్థల్లో జరిగిన చెకుముకి జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొత్తం 26 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా గిద్దలూరు మున్సిపాలిటీలోని సూర్య విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. 'సూర్య'కు ఎవరు పోటీ? మాకు మేమే సాటి అని మరొక్కమారు నిరూపించిన విద్యార్థులు. అత్యుత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డి.బ్రహ్మా నందం రెడ్డి, డైరెక్టర్ డి.పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.





## ఆహ్లాదకరంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి యోగాసనాల పోటీలు

పంగులూరు, మేజర్‌న్యూస్: యోగా ద్వారా శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం అన్నారు. 69వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి యోగాసనం పోటీలు మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆహ్లాదకర వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉమ్మడి 13 జిల్లాల నుండి సుమారు 450 మంది క్రీడాకారులు యోగాసనం పోటీల్లో పాల్గొనేందుకు వచ్చారు. కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం ప్రారంభించి ప్రసంగించారు. యోగాసనం వలన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమని, ప్రతి విద్యార్థి యోగాసనం నేర్చుకుంటే ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవచ్చని చెప్పారు. ఇండియన్ సెటిల్ బ్యాట్మెంట్ నిపుణులు కరణం చెంచుపున్నయ్య చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు యోగాసనాలు కూడా నేర్చుకోవాలన్నారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన యోగాసనాల్లోనూ చందలూరు విద్యార్థులు పాల్గొనటం గర్వకారణం అన్నారు. యోగాసనాలు కార్యక్రమాల్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులకు తరఫున పీడీలు ప్రతిమ, మధులను అభినందించారు. అనంతరం యోగాసన పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పర్చూరు డివిజన్ ఉపవిద్యాధికారి గంగాధర్, పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు ఎన్. తాతయ్య, గ్రామ పెద్దలు పెంట్యాల రామలింగస్వామి, అడ్డగడ వెంకటసుబ్బయ్య, మురకొండ సుబ్బారావు, పీడీలు, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీలు వెంకటేశ్వరరావు, ప్రతిమ, గ్రామస్తులు పాల్గొన్నారు.





# ప్రేమ, శాంతి, సేవకు ప్రతిరూపం శ్రీసత్య సాయిబాబా

**శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల్లో నివాళులర్పించిన మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, ఉగ్ర**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రేమ, శాంతి, సేవకు ప్రతిరూపంగా శ్రీసత్య సాయిబాబా నిలిచారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. సత్యసాయి శత జయంతి వేడుకలు ఆదివారం కలెక్టరేట్లో ఘనంగా జరిగాయి. జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర మ్యారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పాల్గొన్నారు. ముందుగా సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ సత్య సాయి బాబా మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని అన్నారు. విద్య, వైద్యం, మారుమూల ప్రాంతాలకు తాగునీటి సరఫరా వంటి సేవా కార్యక్రమాలకు ఆయన ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని కొనియాడారు. ఎంపీ మాట్లాడుతూ సత్యసాయితో గడిపిన సమయాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. 40 ఏళ్ల క్రితమే సత్యసాయితో కలిసి కారులో ఆయన ఆశ్రమాన్ని చూసినట్లు చెప్పారు. దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ సత్య సాయి విశిష్ట వ్యక్తిత్వం ద్వారా ప్రపంచం మొత్తానికీ ఆదర్శంగా నిలిచినట్లు పేర్కొన్నారు. సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందారని, అందుకే ఆయన జన్మదినాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసి గోపాలకృష్ణ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, దేవదాయ శాఖ అధికారులు, సత్యసాయి సమగ్ర విద్యా కేంద్రం ప్రిన్సిపాల్ అరుణ, సేవా ట్రస్ట్ అధ్యక్షులు శిద్దా సాయిబాబు, కోశాధికారి సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ముందుగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి.

## క్విస్ కళాశాలలో ఎన్‌సిసి డే వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్‌సిసి డే సందర్భంగా క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమనూరి శ్రీగాయత్రి దేవి శుభాకాంక్షలు తెలియజేశారు. క్విస్ కళాశాలలో 80 మంది కేడెట్‌లతో 34వ బెటాలియన్ ఒంగోలు విభాగం కింద ఎన్ సీసీ యూనిట్ ఉందని అన్నారు. రిటైర్డ్ ఆర్మీ అధికారితో కేడెట్ లకి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. క్రమశిక్షణ, దేశభక్తి, ఐక్యతతో విద్యార్థులు ఉన్నత విలువలతో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా శిక్షణ అందించటం ద్వారా వరుసగా రెండు సార్లు జాతీయ స్థాయి తలసేనిక క్యాంప్‌కి ఎంపిక అయ్యారని చెప్పారు. పిఆర్‌ఈ ఆర్‌డిసి, రైఫిల్ షూటింగ్, ఆబ్సకల్ ట్రైనింగ్‌లలో ఉత్తమ ప్రతిభ చూపి, వీటితో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజ సేవలో ముందు ఉన్న క్విస్ ఎన్.సి.సి క్యాడెట్స్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి హనుమంతరావు అభినందించారు.

# ప్రజల ఆరోగ్య భద్రతకు సీఎం చంద్రబాబు పెద్దపీట

**బద్దిపూడిలో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి**

**కె.వి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం**

**ప్రతి ఒక్కరికి 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందేలా ప్రణాళిక**

**పలు అభివృద్ధి పనులకు హామీ ఇచ్చిన ఎంపి ప్రభాకర్ రెడ్డి**

**సొంత గ్రామాల్లో సేవలందించాలి: ఎమ్మెల్యే నాగేశ్వరరావు**

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్దిపూడి గ్రామంలో కె.వి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు.బద్దిపూడి గ్రామానికి చెందిన కూనం వెంకట సుబ్బారెడ్డి 14 వ వర్ధంతి,వారి కుమారుడు అనిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కూ నం సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం14 ఏళ్ల నుంచి ప్రతి ఏటా వై ద్య శిబిరాల తోపాటు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వ హించడం చాలా సంతోషం వ్యక్తం చేస్తూ ట్రస్ట్ కుటుంబ సభ్యులకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందించేలా ప్రణా ళిక రూపొందించారని చెప్పారు. ఎమ్మెల్యే నాగేశ్వర రావు మాట్లాడుతూ కూనం అనిల్ రెడ్డి చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, వారి కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా చేపట్టాలని, అలాగే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమా ల్లో పాలు పంచుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో ఆర్థికంగా స్థిరపడిన వ్యక్తులు,సొంత గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపడితే బాగుంటుందన్నారు.







కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. రామకృష్ణాపురం గ్రామం వద్ద పొలాల్లోకి వెళ్లే చప్టా దెబ్బతినడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని, ఆ విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకు వెళ్ళగానే కొత్త బ్రిడ్జి నిర్మాణానికి 40 లక్షల రూ పాయలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. చెమిడిదపాడు గ్రామ సమీపంలో చెరువు అలుగు నీరు ప్రవహించే సమయంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని, అక్కడ కొత్త బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే బద్దిపూడి నుంచి మాచవరం వెళ్లే దారిలో ఇలాంటి సమస్య ఉందని సభాముఖంగా ఎమ్మెల్యే విన్నవించగా, బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తప్ప క కేటాయిస్తానని ఎంపీ హామీ ఇవ్వడంతో ప్రజలు సంతో షం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేను నిర్వా హకులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సొంత గ్రామంలో ప్రజల కొరకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన కూనం రాఘవ రెడ్డి, కూనం బ్రహ్మానందరెడ్డిలను ఎంపీ వేమిరెడ్డి ప్రభా కర్ రెడ్డి,ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.ప్రముఖ పారిశ్రామికవేత్త కూనం రాఘ వరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు చికిత్స అందించాల నే ఉద్దేశంతోనే కె.వి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రతి ఏడాది రోగులకు ఉచిత పరీక్షలతో పాటు ఉచితం గా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలి పారు.గ్రామ అభివృద్ధి కోసం ఎంపీ ఎమ్మెల్యేలు రెండు కళ్ళు లాంటి వారు అని ఆయన కొనియాడారు.వంశ పారంపర్యంగా వస్తున్న ఆలయా అభివృద్ధిలో ఎంపీ ఎమ్మెల్యేలు ఇద్దరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.గ్రామ అభివృద్ధి కోసం మా అన్నయ్య కూనం బ్రహ్మానంద రెడ్డితో కలిసి ఇద్దరము కృషి చేస్తామని తెలిపారు.ఒంగోలు వెంకటరమణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో 15 మంది స్పెషలిస్ట్ డాక్టర్లచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి వచ్చిన రోగు లకు పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సుమారు వెయ్యి మందికి పైగా ప్రజలకు భోజన ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ శాసనసభ్యులు శ్రీధర్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి,పార్టీ నాయకులు అంకమ్మ రాజు, ఆదినారాయణ కూనం తాతిరెడ్డి తిరుపతిరెడ్డి, మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఇంట్లోకి చొరబడి దౌర్జన్యం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం బొమ్ములవారి పాలెంకి చెందిన ఓ ఆక్వా రైతు రామన్నపేటలోని ఓ ఇంట్లోకి దౌర్జన్యంగా చొరబడి కుటుంబంపై ఘోర దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇంటి యజమానిపై ఇష్టారాజ్యంగా దాడి చేయగా, అడ్డుకునేందుకు వచ్చిన గృహిణిని ఒక స్త్రీ అనే గౌరవం లేకుండా కాలితో తన్నడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. మధ్యలోకి వచ్చిన కూతురిపై కూడా అసభ్య పదజాలంతో ఆగ్రహావేశంలో బెదిరింపులకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటన మొత్తం ఇంట్లో అమర్చిన



సీసీ కెమెరాల్లో రికార్డు కాగా, బాధితురాలు తన యూట్యూబ్ ఛానల్ఫద్మజ హోమ్ అండ్ కిచెన్' ద్వారా వీడియోను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ దౌర్జన్యంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీడియోలో అన్ని ఆధారాలు స్పష్టంగా ఉన్నందున పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వేటపాలెం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ఏ సమస్యలు ఉన్నా పోలీసుల సమక్షంలో పరిష్కారం కోరాలి. ఇళ్లలోకి చొరబడి మహిళలపై దాడి చేయడం అసలు సహించలేము" అని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## విద్యతోనే స్త్రీలకు సామాజిక భద్రత

బాపట్ల, మేజర్‌న్యూస్: విద్య ద్వారానే స్త్రీలకు సామాజిక భద్రత అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) రాష్ట్ర అధ్యక్షురాలు కె. శ్రీదేవి అన్నారు . నవంబర్ 25 హింస వ్యతిరేక దినోత్సవం లో భాగంగా ఆదివారం పట్టణంలో సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో జిల్లా ఐద్వా ఆధ్వర్యంలో హింసను వ్యతిరేకిద్దాం.. సమానత్వాన్ని సాధిద్దాం.. అనే అంశంపై ఐద్వా జిల్లా కార్యదర్శి టి. సుభాషిణి అధ్యక్షతన జరిగిన సెమినార్ లో శ్రీదేవి మాట్లాడుతూస్వతంత్ర భారతదేశంలో మహిళలు , విద్యార్థినులు పై రోజు రోజుకి హింస పెరిగిపోతుందన్నారు. దాన్ని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు .మహిళల్లో అక్షరాస్యత శాతం ఎక్కువ సమాజంలో మహిళలకు సమానత్వం సాధించడం కోసం మహిళ, పురుషుడు తేడా లేకుండా ప్రతి ఒక్కరు సమ భావం కలిగి ఉండాలన్నారు. అత్యాచారాలు ఘటనలు జరిగినప్పుడు మాత్రమే మహిళా చట్టాలు గురించి మాట్లాడుతున్నారు. అయితే ఆచరణలో మహిళాభివృద్ధి కోసం కృషి చేసే విధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం బాలికలను విద్యలో ప్రోత్సహించే విధంగా వసతి ప్రభుత్వ గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, హాస్టల్ వార్డెన్ రాహేలు పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి దీవెనలే మా సేవకు బలం

పామూరు, మేజర్‌న్యూస్: భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న సమయంలో పామూరు తహసీల్దార్ కార్యాలయం ఆదివారం ఆధ్యాత్మిక క్షేత్రాన్ని తలపించింది. తహసీల్దార్ ఆర్. వాసుదేవరావు స్వయంగా ముందుండి సాయిబాబా చిత్రపటానికి పూల మాలలు సమర్పించి దీపారాధనలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యాలయం అంతా సాయి నామస్మరణతో మారుమోగి భక్తి తరంగాలతో నిండిపోయింది. ఈ సందర్భంగా తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు మాట్లాడుతూ సత్య సాయిబాబా బోధనలు ప్రజా పరిపాలనకు వెలుగు దారి అన్నారు. సేవ చేసే చేతి కన్నా గొప్పది మరొకటి లేదు అని స్వామి చెప్పిన మాటలు నిత్యం నన్ను నడిపిస్తాయి అన్నారు. కార్యాలయంలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ అందించాల్సింది న్యాయం, సేవ, నిజాయితీ అవే సాయిబాబా మార్గం. అదే నేను అనుసరించే ధర్మం అన్నా రు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు భగవాన్ శ్రీ సత్య సాయిబాబా స్వామి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## జాతీయ జీడిపప్పు దినోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: జాతీయ జీడిపప్పు దినోత్సవాన్ని పురస్కరించుకుని వేటపాలెంలోని అనంత భారత్ క్యాష్యూ ప్రోడక్ట్స్‌లో గురువారం ఉత్సాహభరితంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జీడిపప్పు వ్యాపారవేత్త ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ‘‘జీడిపప్పు పరిశ్రమకు కార్మికులే బలమయిన వెన్నెముక. రైతు నుండి యజమాని వరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే మార్కెట్‌లో మంచి గుర్తింపు, రుచి, కమ్మదనం లభిస్తాయి'' అని అన్నారు. 135 సంవత్సరాల వేటపాలెం పరిశ్రమ చరిత్రలో జీడిపప్పు రంగం ముఖ్య పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమకు దీర్ఘకాలంగా సేవలందిస్తున్న షేక్ గాలి షరీఫ్, జీడిపప్పుతో మాలలు, బొకేలు, పుష్పగుచ్చాలు తయారుచేసి వేటపాలెంను



ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చిన సత్యాల సత్యానందంలను ప్రత్యేకంగా సత్కరించడం ఆనందదాయకమని చెప్పారు. కార్యక్రమంలో జీడిపప్పు వ్యాపారస్తులు, కార్మికులు శరత్ బాబు, నాగంజనేయులు, ఉమామహేశ్వరరావు, రంగనాథ్ గుప్తా, లక్ష్మణస్వామి, సుబ్రహ్మణ్యం, గుల్జారా, మున్ని, రిజ్వాన, రఫియా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వందవ జయంతి వేడుకలు వేటపాలెంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఓంకారం, సుప్రభాతం అనంతరం నగర సంకీర్తన, శివలింగాభిషేకాలు నిర్వహించారు. సేవా కార్యక్రమంలో భాగంగా బీదవారికి దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. హేరంబరేశ్వరరావు దుప్పట్లు అందించగా, పి.నీరజ శ్రీమతి కాకరపర్తి శ్యామలాదేవి స్మారకార్థంగా చీరలు పంపిణీ చేశారు. శ్రీరాం-లక్ష్మీ బృందం సౌందర్యలహరి పారాయణం నిర్వహించగా, కోడూరి మణివెంకట చైతన్య కుటుంబం ఆధ్వర్యంలో నారాయణ సేవ జరిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన ఎంపీడీవో



యం. రాజేష్ బాబు భక్తులకు సందేశం అందించారు. సాయంత్రం వాసవి బృందం ఆధ్వర్యంలో గానామృతం, ఉయ్యాల సేవలు నిర్వహించిన అనంతరం భక్తులు మంగళహారతి చేశారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఆర్. నరసింహారావు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సేవాదళ సభ్యులు వంకా సుధాకర్, గంట శివప్రసాద్, కోడూరి సాయిరాం, గణేష్, పొన్నూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు అమ్మటాన్ని వ్యతిరేకిస్తున్న అఖిలపక్షం



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: పట్టణంలోని షాపులయాజమాన్యం మీద భౌతిక దాడులకు పాల్పడ్డాన్ని తీవ్రంగా ఖండించిన సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, భీమ్ ఆర్మీ, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ, జై భీమ్ రావు భారత పార్టీ దళిత సంఘాలు. భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ రాజు మాట్లాడుతూ చట్ట ప్రకారం తనిఖీలు చేసి ప్లాస్టిక్ అమ్మే వాళ్ళ మీద ఫైన్లు విధించాలి లేకపోతే షాపుల్ని సీజ్ చేయాలని కానీ ఈ రకమైన భౌతిక దాడులు చేయటం హేయమైన చర్యని భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సిపిఎం బాపట్ల పట్టణ కార్యదర్శి కోలా శరత్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు సుభాష్ జై భీమ్ రావు భారత పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బర్రె కోటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనెపూడి రవి దళిత సంఘాలు బాధితులకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం: ఏపిసిఎస్ అధ్యక్షులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతులకు మెరుగైన సేవలందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కూచినపూడి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్) అన్నారు. ఈ మేరకు ప్రాథమిక సహకార సంఘం 72వ వారోత్సవాలు బుధవారం కూచినపూడి సహకార సంఘం కార్యాలయంలో ( డివిఆర్) ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డివిఆర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి రైతులకు అందిస్తున్న సేవలు, రుణాల పంపిణీ, ధాన్యం కొనుగోళ్ళ పారదర్శకత వంటి అంశాలపై సభ్యులు చర్చించారు. సంఘస్థాపన నుండి ఇప్పటివరకు చేసిన సేవలను స్మరించుకుంటూ భవిష్యత్తులో రైతుల సంక్షేమం కొరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి రైతులకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాక రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు మంజూరు ప్రక్రియ పారదర్శకంగా కొనసాగిస్తామని ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పులగం వెంకటేశ్వరరావు, మత్తి శ్రీనివాసరావు, కొలసాని బసవయ్య, గూడపల్లి ప్రభుదాస్, చిల్లా శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.



## కంటికి గాయం - ఆపరేషన్ చేసిన వైద్యులు

బాపట్ల, మేజర్‌న్యూస్: సరదాగా చేపల గేలాలతో స్నేహితులు ఆడిన ఆటలు ఓ యువకుడి కంటికి ప్రమాదంగా మారింది. సరదాగా విసిరిన గేలం ఓ యువకుడి కంటికి గుచ్చుకోవడంతో క్షతగాత్రులు బంధువులు ఆదివారం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. సమాచారం మేరకు బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం కు చెందిన నక్కల సందీప్ తోటి స్నేహితులతో ఇంటి వద్ద ఆడుకునే క్రమంలో చేపలకు వేసే గేలాన్ని స్నేహితులు సందీప్ పైకి విసిరారు. ఆ గేలం కంటికి గుచ్చుకోవడంతో ప్రమాదంగా మారింది. తక్షణమే ప్రభుత్వం వైద్యశాలకు తీసుకువచ్చారు. సూపరిటెండెంట్ సిద్ధార్థ వైద్య బృందంతో కలిసి ఆపరేషన్ చేసి గేలాన్ని తొలగించారు. కంటికి ఎటువంటి సమస్య లేకుండా విజయవంతంగా సిబ్బంది సహకారంతో ఆపరేషన్ చేశామని 24 గంటలు పాటు సిబ్బంది పర్యవేక్షణలో ఉంచి ఇంటికి పంపిస్తామన్నారు. తక్షణమే వైద్యశాలకు తీసుకురావడం మంచి పని అయిందని కంటికి ఎటువంటి ప్రమాదం లేకుండా చేయగలిగామని చెప్పారు. క్షతగాత్రుడు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు ఆడుకునే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని,పిల్లలపై తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.




## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని విఘ్నేశ్వర కాలనీ సమీపంలోని పొలాల్లో ఉన్న పేకాట శిబిరంపై ఆదివారం పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. వేటపాలెం ఎస్సై జనార్దన్ నాయకత్వంలో సిబ్బంది మెరుపు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాటలో నిమగ్నమైన ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 2,470 నగదు స్వాధీనం చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా కోటి సంతకాల సేకరణలో అన్నా



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని 30వ బ్లాక్ విజయ్ టాకీస్ ప్రాంతం రాములవారి వారి దేవాలయం దగ్గర నందు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, టౌన్ అధ్యక్షుడు షేక్ సలీం వార్డు 30వ ఇంచార్జ్ ముడియాల శివారెడ్డి.వార్డు అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, ఏపీ డాక్టర్ వింగ్ సెక్రెటరీ మక్బుల్ భాషా మార్కాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ టు అంజమ్మ శ్రీనివాస్ టౌన్ మహిళా అధ్యక్షురాలు వనజాక్షి, ఏఎంసి మాజీ చైర్మన్ గొల్లమారిశ్రీనివాసరెడ్డి టౌన్ జనరల్ సెక్రెటరీ గొల్లమారి సత్యం, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ముత్తారెడ్డి వెంకట్ రెడ్డి, షేక్ మహబూబ్ బాషా టౌన్ యూత్ అధ్యక్షుడు బాలకృష్ణ, షేక్ మౌలాలి కౌన్సిలర్ సిరాజ్, కొత్త కృష్ణ, వార్డు ఇన్చార్జి సయ్యద్ గఫూర్, ఇన్చార్జ్ కరిముల్లా, ఉత్తంకుమార్, ఏడుకొండలు, జిలాని, సీఎం ఖాసీం ఇబ్రహీం, డివి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, మల్లికా, వెంకటలక్ష్మి, గుమ్మ గురువమ్మ, కరిముల్లా, రాచకొండ రమణయ్య, ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు ఇన్చార్జి వార్డ్ అధ్యక్షులు పార్టీ నాయకులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. కార్యక్రమం అనంతరం భోజనం ఏర్పాటు కూడా చేశారు. మార్కాపురం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై భర్త కత్తితో దాడి



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: భార్తపై భర్త కత్తితో దాడిచేసిన ఘటన మండలం కేంద్రం నాగులుప్పలపాడులో పోలీసుస్టేషన్‌కు కూత వేట దూరంలో చోటుచేసుకొంది. ఈ ఘటననకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గుర్రపుశాల హైమావతి, వీరరాఘవులు దంపతులు. మద్యానికి బానిసైన వీరరాఘవులు ఆదివారం హైమావతి నిద్రిస్తున్న సమయంలో ఆమె ముఖంపై కత్తితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం వీరరాఘవులు అక్కడి నుంచి పరారయ్యాడు. ఇంటి సమీపంలో హైమావతి కుప్పకూలగా స్థానికులు 108కి సమాచారం అందించారు. సిబ్బంది ఆమెను ఒంగోలు రిమ్స్ తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఐదో నెంబర్ జాతీయ రహదారి సమీపంలో పాలేరు బ్రిడ్జి వద్ద మోటార్ సైకిల్ పై ప్రయాణం చేస్తున్న ఉదయ్ కిరణ్ శాంతి కుమారి లారీ ఢీకొట్టడంతో శాంతి కుమారి మృతి చెందటం మరొకరికి గాయాలు కావటం సంఘటన ఆదివారం పాలేరు బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఒంగోలుకు చెందిన శాంతి కుమారి ఉదయ్ కిరణ్ కలిసి మోటార్ సైకిల్‌పై జరుగుమల్లి గ్రామంలో ఓ వివాహానికి వెళుతుండ క్రమంలో మోటార్ సైకిల్‌ను లారీ పాలేరు బ్రిడ్జి వద్ద వెనుక వైపు నుండి ఢీకొట్టగా శాంతి కుమారి రోడ్డుపై పడిపోవడంతో అదే వారి రోడ్డు మీద పడి ఉన్న శాంతి కుమారి నుండి పోవడం వలన శాంతి కుమారి అక్కడికక్కడే మృతి చెందిందని ఉదయ్ కిరణ్‌కు స్వల్ప గాయాలు కావడంతో ఒంగోలు రిమ్స్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న జరుగుమల్లి ఎస్ఐ బి.మహేంద్ర ఒంగోలులో చికిత్స పొందుతున్న ఉదయ్ కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జరుగుమల్లి ఎస్ఐ మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భవిష్యత్ సాగుకు ప్రణాళిక

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రేపటి నుండి అనగా ఈ నెల 24వ తేది నుండి 29వ తేది వరకు రైతన్నా – మీ కోసం వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ తెలిపారు.



రైతు కుటుంబాలను ప్రత్యక్షంగా కలిసి పంటలు వివరాలు సాగు విధానాలను అధ్యయనం చేసి భవిష్యత్తు వ్యవసాయానికి దిశ నిర్దేశం చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రైతు కుటుంబాలను ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, పట్టు పరిశ్రమ సహాయకులు, గ్రామ పశు సంవర్ధక శాఖ సహాయకులు, గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ సహాయకులు, గ్రామ విద్యుత్ సహాయకులు హౌస్ టూ హౌస్ తిరిగి, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు గురించి, ఈ 5, విధానాలతో కార్యాచరణ గురించి రైతులకు వివరించి ముఖ్యమంత్రికి లెటర్ ఇవ్వడం జరుగుతుంది. అలాగే రైతు యాప్ ద్వారా సమాచారం పొందుపరిచి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం జరుగుతుంది అన్నారు. మండలంలోని రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పూర్తి సహకారం అందించాలని అని మండల వ్యవసాయ అధికారి కోరారు.




## వాహన చోదకులకు హెల్మెట్ శ్రీరామరక్ష

దర్శి, మేజర్‌న్యూస్: వాహన చోదకులు నిబంధనలు పాటిచ్చినట్లయితే కొంతమేర ప్రమాదాల నివారించ వచ్చునని, వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అదేవిధంగా కారులు పెద్ద వాహనాలు నడిపే చోదకులు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని సిఐ వై రామారావు సూచించారు. రోడ్డు ప్రమాదాలు వాటినే నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.మహిళలు బాలికలపై నేరాలు, సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నవి వాటి బారిన పడకుండా తీసికోవలసిన జాగ్రత్తలు గురించి సీఐ రామారావు అవగాహన కల్పించారు. యువతకు గంజాయి తాగుట వలన జరిగే నస్టాలు, మైనర్లు వాహనాలు డ్రైవింగ్ చేస్తే జరిగే ప్రమాదాలు గురుంచి సీఐ అవగాహన కల్పించారు.



## సత్యసాయి బాబా శత జయంతి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎంవి రమణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ శ్రీ భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. సత్య సాయిబాబా వాళ్ళు చేసిన సేవా కార్యక్రమాలు ఎన్నో మంచి విషయాలపై ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సుఖశాంతులే నా సేవా ప్రమాణం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల సుఖశాంతులే నా సేవా ప్రమాణం స్వామి ఆశీస్సులు ప్రజల నమ్మకం ఇవే నా కార్యయాత్రకు శాశ్వత బలం అని వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని దొడ్డవెంకటపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన అభయ ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవంలో వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన నిర్వాహకులు శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, అభ్యున్నతి, అష్టైశ్వర్యాల కోసం నిత్యం ప్రయత్నించడం నాకు విధి అని భక్తుల ఆశీస్సులతో ఈ నేలను సేవించేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధం అని అన్నారు. అభయ ఆంజనేయ స్వామి దయతో నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఆనందసంపదలు కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, గట్ల విజయభాస్కర్, గట్ల శివకుమారి, ఎలిక అచ్చయ్య, షేక్ చాంద్ బాషా, కటికల వెంకటరత్నం, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, షేక్ గయాజ్, ముడియాల అనంతరెడ్డి, తుపాకుల ఆంజనేయరెడ్డి, పిరికిటి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: ముదిరాజ్ యువసేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బీసీ ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గూడూరునాని పుట్టినరోజు సందర్భంగా వారి మిత్రులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాష్ట్ర హార్టికల్చర్ డైరెక్టర్ పావులూరి హనుమంతరావు అన్నదానం జరిపించారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఫణితపు శ్రీనివాసరావు సన్నమూరి శ్రీనివాసరావు యూత్ నాయకులు కడలి లక్ష్మణ్ మాజీ అధ్యక్షులు మచ్చా బాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.



## రోటరీ పూల మొక్కలు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో రొటీరియన్ కొండ్రగుంట వెంకట్రావు కుమారులు నూతన వస్త్ర బహుకరణ సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో జొన్నతాళి గ్రామంలో 400 ఫ్రూట్స్, పూల మొక్కలు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి మాజీ అధ్యక్షులు ఇంటూరి ఆంజనేయులు, రొటీరియన్ గరిమెడి శ్రీనివాసరావు, పెంట్యాల లక్ష్మీనారాయణ, గుండవరపు వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీను మృతి టిడిపికి తీరని లోటు

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన వంగ శ్రీను మృతి టిడిపికి తీరనిలోటుని టౌన్ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ అన్నారు. 17వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వంగ శ్రీను మృతి చెందారు. దర్శ నియోజకవర్గ ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాలతో మట్టి ఖర్చులకు గాను ఐదు వేల రూపాయలను పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్న అందజేశారు. మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు వారికి నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, (చిన్న ) క్లస్టర్ ఇన్చార్జి నారపు శెట్టి మధు, కర్ణ శ్రీను, కోటయ్య, 17వ వార్డు కౌన్సిలర్ వలి బాబు తదితరులు నివాళులర్పించారు.



## నిశ్చితార్థ వేడుకల్లో కదిరి కుటుంబ సభ్యులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు సోదరి అల్లుతనూజ శ్రీనివాసులు దంపతుల కుమారుడు అల్లువెంకట్ నిశ్చితార్ధ వేడుకలు ఆదివారం విజయవాడలో వైభవంగా జరిగాయి. నిశ్చితార్ధ వేడుకలకు కదిరి బాబురావు, కె.వి.ప్రకాశరావు, కదిరి పార్ధసారధి, చందన పట్టాభి రామేశ్వరరావు, కదిరి బాలకృష్ణల కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# సమానత్వమే భగవాన్ సత్యసాయి తత్వం

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రేమతత్వమే మానవత్వం సమానత్వమే సాయి తత్వం అని రాష్ట్ర రెవె టన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలిపారు. ఆదివారం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురు గల శ్రీ సత్యసాయి బాబా వారి ఆలయం లో బాబా వారి శత వర్ష జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి ప్రతి మనిషి జీవిత పరమార్థం అని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు.ప్రేమతత్వమే మానవత్వం సమానత్వమే సాయి తత్వం అని చాటి చెప్పిన భగవాన్ శ్రీ





సత్యసాయి బాబా విద్య, వైద్య, ప్రజావసరాలు తీరుస్తూ సేవాభావమే దైవత్వం అని నిరూపించారు సత్యసాయి భగవాన్ చూపిన మార్గంలో పయనిస్తూ ప్రజాసేవకు అంకితమైన కోట్లాదిమంది భక్తులు సత్యసాయి ప్రతిరూపాలు అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ టీడీపీ అధ్యక్షులు మేకా రామకృష్ణ, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, రేపల్లె నియోజకవర్గం బి సి సెల్ అధ్యక్షులు పంతాని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయిబాబా సేవలు మరువలేనివి

కనిగిరి, మేజర్‌న్యూస్: సత్యసాయిబాబా మహనీయుడని అయన చేసిన సేవలు మరువలేనివని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో ఉన్నతాధికారుల వారి ఆదేశముల మేరకు సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ బాబా భౌతికంగా కనిపించకపోయినా ఆయన స్థాపించిన సేవా సంస్థలు ఇప్పటికీ ప్రజలను ఆదుకుంటున్నాయని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు, ఉచిత వైద్యం, విద్య వంటి అవసరాల్ని అందించటంలో ఈ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రేమ, కరుణ, సేవ అనే విలువలను ప్రపంచానికెత్తిచూపిన మహనీయుడని అభివర్ణించారు. జయంతి సందర్భంగా బాబా సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 100 రూపాయల నాణెం, తపాల బిళ్ళలు విడుదల చేసిందని తెలిపారు. అనతంరం సత్యసాయి చిత్ర పటానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ప్రదీప్ కుమార్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ వివరాలు జిల్లా పరిషత్ పంపించాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ బదిలీలు తదుపరి అన్ని మండలాల్లో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు చాలామంది మారినారు. వారి వివరములు జిల్లా పరిషత్ కార్యాలయానికి పిఎఫ్ షెడ్యూల్స్‌లో రిమార్కుల కాలంలో డీటెయిల్డ్‌గా బదిలీ అయినవారి వివరములు, విధులలో చేరిన ఉపాధ్యాయుల వివరాలు జిల్లా పరిషత్ కార్యాలయానికి పూర్తిచేసి పంపని వారు, పంపించాలని ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.వెంకట్రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.అమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.వి.జి కీర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్, ఐఫియా కౌన్సిలర్ పి.వి.సుబ్బారావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత మార్చి నెల నుండి ఇప్పటివరకు పిఎఫ్ షెడ్యూల్స్ పంపని వారు కూడా పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక సత్య సాయిబాబా



రేపల్లె, మేజర్‌న్యూస్: పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుందని ఆలపాటి రత్తయ్య భార్య కాశీ అన్నపూర్ణ కుమారులు సత్య సాయిబాబు శ్రీనివాసరావు సత్య ప్రసాదు లు అన్నారు. ఆదివారం పుట్టపర్తి సాయిబాబా 100వ పుట్టినరోజు సందర్భంగా రేపల్లె పట్టణంలోని గరువు రోడ్ లో గల అనాధాశ్రమంలోపుట్టపర్తి సాయిబాబా చిత్ర పటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు జరిపించి పుట్టినరోజు కేక్ కట్ చేపించి తదనంతరం అనాధాశ్రమంలో ఉన్న బాలబాలికలు వృద్ధులు అందరికీ దుప్పట్లు, రగ్గులు, కండువాలు బిస్కెట్స్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆలపాటి రత్తయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ లవ్ ఆల్, సర్వ్ ఆల్ అనే బాబా నినాదాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన సేవా కార్యక్రమాలు దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతాన్ని చేరాయి. దూర ప్రాంతాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి వైద్యసేవలు అందించడంతో పాటు లక్షలాది మందికి దైవిక, ప్రేమ, ఆధ్యాత్మిక అనుభూతులు దేశం నలుమూలలా వ్యాపించాయి. సత్య సాయి బాబా చేసిన సేవా కార్యక్రమాలను ఆకర్షితులమై సేవ చేయడానికి ముందుంటున్నామని ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్ర మైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూరహారతులు ఇచ్చారు.అనంతరం దేవస్థానంవారు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ శ్రీగిరిరాజ నరసింహాబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, పలువురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకిలో సత్తా చాటిన విద్యార్థులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: దర్శిలోని ఝాన్సి విద్యా సంస్థల్లో జరిగిన చెకుముకి జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొత్తం 26 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా గిద్దలూరు మున్సిపాలిటీలోని సూర్య విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి





జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. 'సూర్య'కు ఎవరు పోటీ? మాకు మేమే సాటి అని మరొక్కమారు నిరూపించిన విద్యార్థులు. అత్యుత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డి.బ్రహ్మ నందం రెడ్డి, డైరెక్టర్ డి.పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.



## నిశ్చితార్థ వేడుకలో ప్రముఖులు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరి అల్లు తనూజ, శ్రీనివాసులు కుమారుడు అల్లు వెంకట్ నిశ్చితార్థ వేడుక ఆదివారం విజయవాడలో జరిగింది. ఈ వేడుకలో మాజీ మంత్రి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహనిర్మాణ శాఖ





మంత్రి కొలుసు పార్ధసారధి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రక్షిత ఫార్మ కంపెనీ అధినేత చందన రమేశ్వర రావు, కదిరి ప్రకాశ్ రావు, కదిరి పార్ధసారధి, కదిరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రుణాలను సమగ్ర మాఫీ చేయాలి




మద్దిపాడు, మేజర్‌న్యూస్: వ్యవసాయ కార్మికుల రుణాలను సమగ్రంగా మాఫీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని రైతు సంఘం జాతీయ నాయకులు మాజీ ఎంపీపీ చుండూరు రంగారావు తెలిపారు మద్దిపాడు నటరాజ కళా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు సంఘం సమావేశంలో చుట్టూ ఏర్పాటు చేసిన రైతు సంఘం సమావేశంలో చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న ఇచ్చిన హామీ ప్రకారం పంటల మద్దతు ధరను అమలు చట్టం చేయాలని తెలిపారు. రూపొందించాలని తెలిపారు. రైతులు కవులు రైతులు వ్యవసాయ మార్కెట్లన్నింటిని పంటలను కనీసం మద్దతు ధరకు కొని రైతును అభివృద్ధి చేయాలని తెలిపారు. రైతులకు వడ్డీ లేని రుణాలను అందించాలన్నారు రిజర్వ్ బ్యాంకులో ఉన్న మిగులు నిధులను నా బాధ్యత తరలించాలని తెలిపారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ 2005 బిల్లు విరమించాలని స్మార్ట్ మీటర్లు ఏర్పాటు విరమించుకోవాలని నెలకు 300 యూనిట్లు లోపు గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట కోటేశ్వరరావు, గంగిశెట్టి నరసింహారావు, వెంకటేశ్వరరావు నేలటూరి సత్యనారాయణ, నట్టే సుబ్బారావు, సూర్యనారాయణ, ఏమని సుబ్బారావు బడితల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయికి నివాళి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు ఆదివారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ రాం భూపాల్ రెడ్డి, హెల్త్ఆఫీసర్ వైష్ణవి, మేనేజర్ పి శ్రీహరి, ఆర్ఐ శ్రీని వాసులు, శానిటరి ఇన్స్‌పెక్టర్ ఎం శ్రీను, ఆంజనే యులు, పాల్గొన్నారు. సత్యసాయి బాబా సమాజానికి చేసిన సేవల గురించి మేయర్, కమిషనర్‌లు కొనియాడారు.